జ్వాల తెలుగు న్యూస్

RNI NO : TELTEL/2023/88524

# మెదక్ టుడే

MEDAK TODAY తెలుగు దిన పత్రిక...

గురువారం, 04 డిసెంబర్ 2025 | మెదక్ | పేజీలు :4 | వెల రూ.:2 | ఎడిటర్: సిహెచ్. శివకుమార్ | సంపుటి 02 | సంచిక 28

# రెండున్నరేళ్లు పూర్తయ్యేలోగా
# లక్ష ఉద్యోగాలు భర్తీ చేస్తాం

**సిద్దిపేట, డిసెంబరు3 :** రాష్ట్రంలో ఉద్యోగాల భర్తీపై తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి కీలక ప్రకటన చేశారు. తమ ప్రభుత్వంలో ఇప్పటికే 60 వేల ఉద్యోగాలు ఇచ్చామని.. త్వరలో మరో 40 వేల ఉద్యోగాలు ఇస్తామని స్పష్టం చేశారు. రెండున్నరేళ్ల పాలన పూర్తయ్యేలోగా లక్ష ఉద్యోగాలు పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ఇవాళ(బుధవారం) హుస్నాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డి పర్యటించారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. రూ.262.68 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. అనంతరం ప్రసంగించారు సీఎం రేవంత్‌రెడ్డి.సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ హుస్నాబాద్ నుంచే.. బహుజనులు దండు కట్టి ఉద్యమించారని వ్యాఖ్యానించారు. తెలంగాణ ఉద్యమం ఇక్కడి నుంచే ఉవ్వెత్తున ఎగసిపడిందని గుర్తుచేశారు. 2004లో కరీంనగర్ గడ్డ నుంచే తెలంగాణ ఇస్తానని ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీ మాట ఇచ్చి నిలబెట్టుకున్నారని చెప్పుకొచ్చారు. 2014లో స్వరాష్ట్ర ఆకాంక్షను సోనియాగాంధీ



నెరవేర్చారని వ్యాఖ్యానించారు.50 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల కరెంట్ ఉచితంగా ఇస్తున్నామని గుర్తుచేశారు. కేసీఆర్ హయాంలో గజ్వేల్, సిద్ధిపేట, సిరిసిల్లలో నిధులు ఎక్కువగా ఇచ్చారని.. మిగిలిన ప్రాంతాలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ధ్వజమెత్తారు. హుస్నా బాద్‌కు పదేళ్లు నిధులెందుకు ఇవ్వలేదు..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. గౌరవెల్లి ప్రాజెక్టుకు ఎన్ని నిధులైనా ఇచ్చి పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ హయాంలో లాగా హుస్నాబాద్‌ను నిర్లక్ష్యం చేయబోనని చెప్పుకొచ్చారు. గత పదేళ్లలో ఎవ్వరికీ డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వలేదని ఫైర్ అయ్యారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా అలసత్వం ప్రదర్శించారని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు..

## మన్మోహన్ ప్రధానిగా మీకు సహకరించారు కదా,
## అలాగే మాకు చేయండి




**ఢిల్లీ :** ఢిల్లీ పర్యటనలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క బుధవారం ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అయ్యారు. భారత్ ఫ్యూచర్ సిటీలో ఈ నెల 8, 9 తేదీల్లో నిర్వహించే తెలంగాణ రైజింగ్-2047 గ్లోబల్ సమిట్‌కు ప్రధాని మోదీని ఆహ్వానించారు. అంతకు ముందు కేంద్ర ఐటీ, రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో సీఎం, డిప్యూటీ సీఎం భేటీ అయ్యారు.కేంద్రమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌ను కూడా ముఖ్యమంత్రి ఆహ్వానించారు. పలువురు కేంద్ర మంత్రులతో పాటు లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీని కూడా సీఎం ఆహ్వానించారు. కాగా, మంగళవారం రాత్రి ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేను సీఎం రేవంత్‌రెడ్డి కలిసి గ్లోబల్ సమిట్‌కు రావాలని అందజేసిన సంగతి తెలిసిందే.ఆయనలా మీరూ మాకు సహకరించండి : మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు గుజరాత్‌కు మద్దతిచ్చారని సీఎం రేవంత్? రెడ్డి మోదీకి గుర్తుచేశారు. మన్మోహన్ మద్దతుతో గుజరాత్ మోడల్ రూపొందించారని మోదీతో రేవంత్ చెప్పారు. మోదీ దీనికి బదులిస్తూ మన్మోహన్ ప్రధానిగా ఉన్నప్పుడు గుజరాత్ అభివృద్ధికి సహకరించారని అన్నారు. మన్మోహన్ గుజరాత్ మోడల్‌కు సహకరించినట్లు తెలంగాణకు మీరూ సహకరించాలని రేవంత్ మోదీని కోరారు. కేంద్రం సహకారంతో తెలంగాణ మోడల్ సృష్టిస్తామని ప్రధానితో రేవంత్ చెప్పారు. తెలంగాణకు తప్పనిసరిగా అవసరమైన సహకారాన్ని అందిస్తామని మోదీ హామీ ఇచ్చారు.

# ఆరావళి కొండలపై కేంద్రం చర్యలు
## - డెత్ వారెంట్ ఇచ్చినట్లే: సోనియా గాంధీ

**న్యూ ఢిల్లీ :**ఆరావళి పర్వతాల భౌగోళిక స్వరూపాన్ని మార్చేలా కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ మండిపడ్డారు. ఇది డెత్ వారెంటేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ విధానాల్లో పర్యావరణంపై నిర్లక్ష్యానికి ఇది నిదర్శనమని ఆరోపించారు. వాటిని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. భారత్ పర్యావరణంపై హిందీలో రాసిన ఓ వ్యాసంలో ఈ మేరకు పేర్కొన్నారు."గుజరాత్ నుంచి రాజస్థాన్? మీదుగా హరియాణా వరకు విస్తరించిన ఆరావళి శ్రేణి భారత భౌగోళిక స్వరూపం, చరిత్రలో కీలక పాత్ర పోషించింది. ఇప్పటికే అక్రమ మైనింగ్‌తో నాశనం అవుతున్న ఈ కొండలకు మోదీ ప్రభుత్వం దాదాపు డెత్ వారెంట్ ఇచ్చింది. 100 మీటర్ల కంటే తక్కువ ఎత్తులో ఉన్న కొండల్లో మైనింగ్?కు అనుమతి ఇచ్చింది. ఇది ఆరావళి శ్రేణిలోని 90 శాతం భాగాన్ని నాశనం చేయడానికి మాఫియాకు బహిరంగంగా ఆహ్వానించినట్లే. ప్రభుత్వ విధానాల్లో పర్యావరణంపై కొనసాగుతున్న నిర్లక్ష్యానికి ఇది నిదర్శనం. ఇది వన్యప్రాణుల రక్షణ చట్టాన్ని ఉల్లంఘించడమే అవుతుంది.

**-సోనియా గాంధీ, కాంగ్రెస్ అగ్రనేత**



చట్టాలను బలహీనరిచే కేంద్రంఆరావళి పర్వతాలు థార్ ఎడారి విస్తరణను అరికట్టాయని సోనియా గాంధీ వ్యాసంలో వివరించారు. 'రాజస్థాన్‌లోని చిత్తోర్‌గఢ్, రణథంబోర్ వంటి కోటలకు రక్షణగా నిలిచాయి. ఉత్తర-పశ్చిమ భారతీయ సమాజాల ఆధ్యాత్మిక పునాదిగా ఉన్నాయి. అక్రమ మైనింగ్ ద్వారా ఇప్పటికే నాశనమైన ఈ కొండలపై మోదీ ప్రభుత్వం ఇప్పుడు డెత్ వారెంట్‌పై సంతకం చేసేందుకు సిద్ధంగా ఉంది. ఆరావళి చివరి భాగంలో ఉన్న దిల్లీ మరోసారి గాలి కాలుష్యాన్ని ఎదుర్కొంటుంది. దుమ్ము, పొగ, కాలుష్య కణాలు కోట్లాది మంది ప్రజలను నెమ్మదిగా చంపుతున్నాయి. పది నగరాల్లో సంవత్సరానికి 34,000 మరణాలు జరుగుతున్నాయని గణంకాలు చెబుతున్నాయి. అధికారంలోకి వచ్చినప్పడి నుంచి మోదీ ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. ప్రకృతి వనరులను దోపిడీ అయ్యేలా మార్పులు చేయడం, చట్టాలను బలహీనపరచడం ఇవి ప్రభుత్వ ధోరణిగా మారాయి. పర్యావరణ మంత్రిత్వ శాఖ నిబంధనలు అమలు చేసే సంస్థ కాదు. వాటిని బలహీనపరిచే కేంద్రంగా మారింది' అని సోనియా గాంధీ ఆరోపించారు.నవంబర్ 20న, మాజీ సీజేఐ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం, పర్యావరణ మంత్రిత్వ శాఖ ఇచ్చిన ఆరావళి పరిధిని మార్పును ఆమోదించింది. ఆరావళి పర్వతాల్లో మైనింగ్ కోసం చేసిన సిఫారుసులను కూడా ఆమోదించింది. సుస్థిర మైనింగ్ కోసం నిర్వహణ ప్లాన్‌ను సిద్ధం చేయాలని పర్యావరణ మంత్రిత్వశాఖను సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. ఈ ప్రణాళిక పూర్తయ్యే వరకు కొత్త మైనింగ్ లీజులు మంజూరు చేయకూడదని పేర్కొంది. మైనింగ్‌కు అనుమతించేవి, పర్యావరణపరంగా సున్నితమైన, సంరక్షణకు కీలకమైన ప్రాంతాలు గుర్తించాలని, అలాగే మైనింగ్ అనంతరం పునరుద్ధరణ, పునరావస చర్యలను చేర్చాలని తెలిపింది.ప్రపంచంలోనే పురాతనమైన పర్వతశ్రేణుల్లో ఆరావళి ఒకటి. వాటిలో మితిమీరిన మానవ కార్యకలాపాలు, వనరుల దోపిడీ కొనసాగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. దానివల్ల పలు రాష్ట్రాలతో పాటు రాజధాని దిల్లీ ప్రాంతం సైతం భవిష్యత్తులో తీవ్ర వాతావరణ దుష్పరిణామాలతో ప్రమాదం పొంచి ఉందని ఎప్పటినుంచో ఆందోళనలు వినిపిస్తున్నాయి.

## తెలంగాణ ప్రజలకు అలర్ట్



**హైదరాబాద్:** తెలంగాణ వ్యాప్తంగా మబ్బులు కమ్మేశాయి. వాతావరణం మొత్తం చల్లగా మారిపోయింది. వర్ష సూచనలు కనిపిస్తున్నాయి. బుధవారం మధ్యాహ్నం హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో కొన్ని సెకన్ల పాటు చినుకులు పడి ఆగిపోయాయి. దక్షిణ తెలంగాణతో పాటు హైదరాబాద్‌లో వర్షం కురిసే అవకాశం ఉందని తెలంగాణ వెదర్‌మ్యాన్ ఎక్స్ ఖాతా పేర్కొంది. ఈ రోజు నుంచి ఉత్తర తెలంగాణలో వాతావరణం మరింత చల్లగా మారనుందని తెలిపింది. ఇప్పటికే చలి వాతావరణంతో అల్లాడుతున్న తెలంగాణ ప్రజలు పెరగనున్న చలితో మరింత ఇబ్బంది పడాల్సి వస్తుంది. రాయల సీమ ప్రాంతాల్లో ఈ రోజు భారీ నుంచి అతి భారీ వర్షం కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. మరో నాలుగు రోజుల పాటు దేశంలోని పలు రాష్ట్రాల్లో చలి వాతావరం కొనసాగే అవకాశం ఉందని వెల్లడించింది. పంజాబ్, హర్యానా, వాతావరణం కొనసాగుతుందని తెలిపింది. ఉత్తర రాజస్థాన్‌లో 4 నుంచి 6వ తేదీ వరకు, 6,7 తేదీల్లో చలి వాతావరణం కొనసాగే అవకాశం ఉందని వెల్లడించింది.

## ఎన్నికల పిటిషన్లపై పూర్తి స్థాయి డాక్యుమెంట్లు
## పరిశీలించిన తర్వాతే విచారణ

**హైదరాబాద్ :**పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లకు సంబంధించి దాఖలైన పిటిషన్లపై పూర్తి స్థాయి దస్త్రాలను సమర్పించాలని సీజే ధర్మాసనం పిటీషనర్ల న్యాయవాదులను ఆదేశించింది. ఆ తర్వాతే విచారణ చేపడతామని పేర్కొంది. 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్సీ, ఎస్టీలకు సర్పంచ్ పదవుల్లో రిజర్వేషన్‌లు కేటాయించడాన్ని సవాలు చేస్తూ దాఖలైన ఆరు పిటీషన్లు దాఖలయ్యాయి. వాటిపై



జస్టిస్ టి. మాధవీదేవి మంగళవారం విచారణ చేపట్టారు. అనంతరం ఈ పిటిషన్లను డివిజన్ బెంచ్ ముందు ఉంచాలని రిజిస్ట్రీని ఆదేశించారు.2011 జనాభా లెక్కల ప్రకారం : ఎస్సీ, ఎస్టీ జనాభా తక్కువ ఉన్నచోట, లేని చోట కూడా ఆయా కులాల వాళ్లకు రిజర్వేషన్లు కేటాయించారని, మరికొన్ని చోట్ల పోటీ చేయడానికి అభ్యర్థులు కూడా లేనప్పటికీ రిజర్వేషన్? కేటాయించారని న్యాయమూర్తి పేర్కొన్నారు. అయితే వాటిని సవరించి తాజా జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కేటాయించేలా ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది వాదనలు వినిపిస్తూ 2011 జనాభా లెక్కల ప్రకారం మాత్రమే పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వ ఎస్టీ, ఎస్సీలకు రిజర్వేషన్‌లు కల్పించిందన్నారు.డివిజన్ బెంచ్ తగిన నిర్ణయం తీసుకోవాలి : పిటిషన్?దార్లు కోరినట్లు పంచాయతీలను ఇతరులకు రిజర్వు చేయాలంటూ ఉత్తర్వులు జారీ చేస్తే అవి రోస్టర్? ప్రకారం కేటాయించిన రిజర్వేషన్లపై ప్రభావం చూపే అవకాశం ఉండటంతో పాటు విస్తృత పరిణామాలకు దారి తీస్తుందని చెప్పారు. అందువల్ల పంచాయతీల ఎన్నికలపై డివిజన్? బెంచ్? తగిన నిర్ణయం తీసుకోవాల్సి ఉందని న్యాయమూర్తి చెప్పారు. పిటిషన్లను డివిజన్ బెంచ్ ముందుంచాలంటూ రిజిస్ట్రీని ఆదేశించారు. ఈ నేపథ్యంలో పిటిషన్లను విచారించాల్సిందిగా రిజిస్ట్రి ఇవాళ హైకోర్టు ప్రారంభంలోనే కోరారు. పరిశీలించిన హైకోర్టు చీఫ్ జస్టిస్ పూర్తి స్థాయి డాక్యుమెంట్లు పరిశీలించిన తర్వాతే విచారిస్తామని ధర్మాసనం తెలిపింది. ఈ మేరకు డాక్యుమెంట్లు అందించాలని ప్రభుత్వానికి నోటీసులు జారీ చేశారు.

# భూదార్ కార్డులపై కీలక నిర్ణయం

**హైదరాబాద్, డిసెంబరు3 :** భూదార్ కార్డులపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మీడియాతో మాట్లాడి ఇందుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. భూదార్ కార్డులు సిద్ధం చేశామని.. స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత అందజేస్తామని చెప్పుకొచ్చారు. రెండో విడతలో 373 నక్షలేని గ్రామాల్లో సర్వే చేస్తామని..ఎన్నికల తర్వాత భూదార్



కార్డులు అందజేస్తామని తెలిపారు.ధరణిని బంగాళాఖాతంలో వేశాం: మంత్రి పొంగులేటిరెండేళ్ల ప్రజా పాలనలో కేసీఆర్ హయాంలో తీసుకువచ్చిన ధరణిని బంగాళాఖాతంలో వేశామని విమర్శించారు. ప్రజలు మెచ్చే భూ భారతి చట్టాన్నితమ ప్రభుత్వంలో తీసుకువచ్చామని పేర్కొన్నారు. పైలట్ ప్రాజెక్ట్ కింద నక్షలేని 5గ్రామాల్లో భూ సర్వే పూర్తి చేశామని వివరించారు. బుధవారం తెలంగాణ సచివాలయంలో మీడియాతో మంత్రి పొంగులేటి మాట్లాడారు. 6వేల మంది వీఆర్‌ఏలను నియమించామని తెలిపారు.3490మంది సర్వేయర్లకు లైసెన్స్‌లు ఇచ్చామని చెప్పుకొచ్చారు. ఒక్కో రెవెన్యూ గ్రామానికి సర్వేయర్లను అలాట్ చేశామని తెలిపారు. రోవర్స్ కొనుగోలు చేసి సర్వేయర్లకు అప్పగిస్తున్నామని పేర్కొన్నారు. కేసీఆర్ హయాంలో రెవెన్యూ వ్యవస్థను పూర్తిగా కుప్ప కూల్చారని..తమ ప్రభుత్వం సరిచేస్తున్నామని వివరించారు. 59 సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులను అధునాతనంగా నిర్మిస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

## నా వ్యాఖ్యలపై అసత్య
## ప్రచారం చేస్తున్నారు

**ఢిల్లీ, డిసెంబరు3 :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటనలో బిజీ బిజీగా ఉన్నారు. ఈ క్రమంలో నేషనల్ మీడియాతో సీఎం మాట్లాడారు. ఈ సందర్భంగా హిందూ దేవుళ్లపై తాను మాట్లాడిన వ్యాఖ్యలపై స్పందించారు. ఈ వ్యాఖ్యలపై సీఎం క్లారిటీ ఇచ్చారు.తాను కాంగ్రెస్ పార్టీలో అంతర్గతంగా మాట్లాడిన విషయాల్లో ముందు వెనక కట్ చేసి కొంతమంది అసత్య ప్రచారం



చేస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ పదేళ్లు తెలంగాణలో తన నేతృత్వంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని స్పష్టం చేశారు. ఉత్తర భారతంలో కూడా తనను పాపులర్ చేస్తున్నారని.. ఈ విషయంలో చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. హిందూ దేవుళ్లు, హిందూ సమాజం లాంటిదే కాంగ్రెస్ అని కొత్తగా ఎన్నికైన తమ పార్టీ జిల్లా అధ్యక్షులకు చెప్పానని గుర్తుచేశారు సీఎం రేవంత్‌రెడ్డి.ఈ సమావేశంలో పార్టీ నాయకుడిగా ఎలా పనిచేయాలో తాను వివరించానని గుర్తుచేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీజేపీ డిపాజిట్ కోల్పోవడంతో ఈ విషయాన్ని పెద్దదిగా చేసి వివాదాస్పదం చేస్తోందని ధ్వజమెత్తారు. హిందూ దేవుళ్లు మూడు కోట్ల మంది ఉన్నారని పలు సారూప్యతలు కలిగిన దేవుళ్లు ఉన్నారని తాను చెప్పానని గుర్తుచేశారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్ కూడా హిందూ సమాజం లాంటిదేనని తాను వివరించానని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.కాగా, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులకు పలు కీలక అంశాలపై సీఎం రేవంత్‌రెడ్డి (మంగళవారం) దిశానిర్దేశం చేశారు. ఈ విషయంపై సీఎం రేవంత్‌రెడ్డి క్లారిటీ ఇచ్చారు.

## మోదీ ప్రభుత్వం బహుజనులకు బహిరంగంగానే
# ద్రోహం చేస్తుంది



**న్యూ ఢిల్లీ :**కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం దేశంలోని బహుజనులను బహిరంగంగానే ద్రోహం చేస్తుందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఒక నిర్దిష్ట ఫ్రేమ్‌వర్క్, ఒక నిర్దిష్ట కాలపరిమితి ప్రణాళిక, ఒక పార్లమెంట్‌లో చర్చ, ప్రజల అభిప్రాయం లేకుండానే కులగణన చేపట్టేందుకు చర్యలు తీసుకున్నారని విమర్శించారు. "జనగణనపై పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్న అడిగితే వారి ఇచ్చిన సమాధానం షాకింగ్‌గా ఉంది. దీనిపై ఒక నిర్దిష్ట ఫ్రేమ్‌వర్క్, ఒక నిర్దిష్ట కాలపరిమితి ప్రణాళిక, ఒక పార్లమెంట్‌లో చర్చ, ప్రజల అభిప్రాయం సేకరించలేదు. కనీసం కులగణనను విజయవంతంగా నిర్వహించిన రాష్ట్రాల నుంచి వివరాలు అడిగి తెలుసుకందామన్న ఆలోచన లేదు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం తీసుకున్న ఈ నిరయం దేశంలోని బహుజనులకు బహిరంగంగానే ద్రోహం చేస్తున్నారు." అని రాహుల్ గాంధీ అన్నారు.అంతకుముందు జనగణన వివరాలు, కాల వ్యవధి, ప్రశావళి సహా నిబంధనలు చెప్పాలంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ లోక్‌సభలో కేంద్రాన్ని ప్రశ్నించారు. ముసాయిదా ప్రశ్నలు ప్రచురించి వీటిపై ప్రజలు, ప్రజాప్రతినిధుల నుంచి సలహాలు అడిగే ప్రతిపాదన ప్రభుత్వానికి ఉందా అని అడిగారు. దీంతోపాటు వివిధ రాష్ట్రాల్లో నిర్వహించిన కులగణన సర్వేల నుంచి సూచనలు తీసుకుంటారా అని చెప్పాలని కోరారు.

# బిజెపి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి కి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపట్టారు

**మెదక్ డిసెంబర్ 3 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**

భారతీయ జనతా రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు మెదక్ జిల్లా కేంద్రంలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మాజీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ గారు మాట్లాడుతూ నిన్నటి రోజు కాంగ్రెస్ పార్టీ డి సి సి ల అధ్యక్షుల సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా హిందువులకు ఎంత మంది దేవుళ్ళు మూడు కోట్ల మంది దేవుళ్ళు పెళ్లి కాని వాళ్ళు ఒక దేవుడు పెళ్లయిన వాళ్లకు ఒక దేవుడు ఇద్దరు భార్యలు ఉన్నోళ్ళకి ఒక దేవుడు తాగుబోతు కు ఒక దేవుడు ఈ విధంగా రకరకాల అనుచిత వ్యాఖ్యలు చేసి హిందువుల మనోభావాలను దెబ్బతీయడం అదేవిధంగా స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతున్నటువంటి సందర్భంగా ఒక వర్గం యొక్క ఓట్లను కాంగ్రెస్ పార్టీ వైపు మరల్చుకోవడానికి తిప్పుకోవడానికి



చేస్తున్నటువంటి ఒక కుట్ర ఆ కుట్రలో భాగంగా నిన్న హిందూ దేవుళ్ళపై అంచత వాక్యాలు చేసినటువంటి సీఎం రేవంత్ రెడ్డి హిందువులకు అదే విధంగా హిందూ దేవతామూర్తులకు అందరికి కూడా బహిరంగంగా క్షమాపణ చెప్పాలని మెదక్ జిల్లా కేంద్రంలో రాందాస్ చౌరస్తా వద్ద భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమము చేయడం జరిగింది. రేవంత్ రెడ్డి యొక్క దిష్టిబొమ్మ కాల్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఈర్ల రంజిత్ రెడ్డి పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్ జిల్లా కార్యదర్శి కల్కి నాగరాజు జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ సంగీత యువ మోర్చా జిల్లా అధ్యక్షులు సతీష్ జిల్లా నాయకులు లోకేష్ శివ అల్లం మధు యువ మోర్చా నాయకులురాహుల్ బబ్లు సన్నీ సాయి సాయిరామ్ పాల్గొన్నారు.


# అయ్యప్ప మహా పడిపూజలో పాల్గొన్న మున్సిపల్ మాజీ కౌన్సిలర్ సదువు మల్లేష్ ముదిరాజ్



**అమీన్పూర్ డిసెంబర్ 03 (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం. అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీలో గోవిందరాజు స్వామి అయ్యప్ప మహా పడిపూజ లో పాల్గొన్న మున్సిపల్ మాజీ కౌన్సిలర్ సదువు మల్లేష్ ముదిరాజ్. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ మల్లేష్ మాట్లాడుతూ ఆ దేవదేవుని ఆశీస్సులు అందరిపై ఉండాలని స్వామిని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, ఆంజనేయులు, అయ్యప్ప స్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి పూల మాల అర్పించి నామినేషన్ చేసిన టీఆర్పీ అభ్యర్థి కుమ్మరి నాగభూషణం





**మెదక్.. కౌడిపల్లి మండలం డిసెంబర్ 3 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**

మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం మహమ్మద్ నగర్ గ్రామంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా కుమ్మరి నాగభూషణం గారు నేడు నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్‌కు వెళ్లే ముందు ఆయన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించడం కార్యక్రమానికి విశేష ఆకర్షణగా నిలిచింది. అంబేద్కర్ జయంతిని గుర్తు చేసేలా, సమానత్వంసామాజిక న్యాయంప్రజాస్వామ్యం పట్ల ఆయన ఉన్న గౌరవాన్ని ఈ చర్య ప్రతిబింబించింది. "అంబేద్కర్ చూపించిన రాజ్యాంగ మార్గంలోనే నేను గ్రామ అభివ ృద్ధికి కట్టుబడి పనిచేస్తాను" అని నాగభూషణం తెలిపారు. నామినేషన్ కార్యక్రమానికి టీఆర్పీ రాష్ట్ర కార్యదర్శి నాగేష్ ముదిరాజ్, గజ్వేల్ ఇంచార్జ్ ఇమాంపురం యాదగిరి గౌడ్, నర్సాపూర్ ఇంచార్జ్ రాములు ముదిరాజు, సోషల్ మీడియా మెదక్ ఇంచార్జ్ సురేష్ ముదిరాజ్, అశోక్, ప్రవీణ్, పాపయ్య, అంజా గౌడ్ తదితరులు హాజరై అభ్యర్థికి మద్దతు ప్రకటించారు. గ్రామస్థులు, యువత భారీ సంఖ్యలో పాల్గొన దంతో కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. టిఆర్పి సిద్ధాంతాలకు అంకితభావంతో కుమ్మరి నాగభూషణం మాట్లాడుతూ,టీఆర్పీ సిద్ధాంతాలు ప్రజలే నిర?యాధికారులు, పారదర్శక పాలన, సామాజిక న్యాయం, గ్రామాభివ ృద్ధే ప్రధాన లక్ష్యం ం అనే భావాలతో నేను సేవ చేయడానికి ముందుకొచ్చాను. అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తూ గ్రామాన్ని అభివ ృద్ధి దిశగా తీసుకెళ్తాను" అని పేర్కొన్నారు. అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించి ప్రారంభమైన ఈ నామినేషన్ కార్యక్రమం గ్రామంలో ప్రజాస్వామ్య వాతావరణాన్ని మరింత బలపరిచింది.

# కొత్తగా కరెంట్ కనెక్షన్ తీసుకునేవారికి అలర్ట్ – భారీగా పెరగనున్న డిపాజిట్ ఛార్జీలు!



కరెంట్ కనెక్షన్‌ను కొత్తగా తీసుకునే వారు, విద్యుత్ లైన్ ఛార్జీల కింద ఇంతవరకు చెల్లిస్తున్న డిపాజిట్లను రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థ(డిస్కం)లు సవరించాయి. వాటి స్థానంలో కొత్తగా సరిచేసిన డిపాజిట్ల వివరాల జాబితాను రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి(ఈఆర్‌సీ)కి ప్రతిపాదించాయి. అందులో, ఇప్పుడు కొత్తగా కరెంట్ కనెక్షన్ కావాలనుకునేవారు కనీస కాంట్రాక్ట్? లోడ్? సామర్థ్యం అనుగుణంగా డిపాజిట్లను చెల్లించాలని డిస్కంలు స్పష్టం చేశాయి. దీని ప్రకారం, ఇకపై బహుళ అంతస్తుల భవనాలు, అపార్ట్మెంట్‌ల కామన్ వినియోగం కింద తీసుకునే విద్యుత కనెక్షన్ లోడ్ ఆధారంగా సర్వీస్ లైన్ ఛార్జీలను, అధికారులు వసూలు చేయనున్నారు. ఇకపై కిలోవాటకు ఎంతంటే : సవరించిన డిపాజిట్ ఛార్జీల ప్రకారం, ఇకపై కొత్తగా కరెంట్? కనెక్షన్ అవసరమైన వారు, కనీస కాంట్రాక్ట్ లోడ్ ఒక కిలో వాట్?లోపు సామర్థ్యం వరకు కావాలనుకున్నట్లయితే, రూ.500 డిపాజిట్ ఛార్జీని చెల్లించాలి. ఒక కిలోవాట్? నుంచి 5కిలోవాట్?ల వరకు అంటే 2,3,4,5 కిలోవాట్‌ల దాకా, ప్రతి కిలోవాట్?కు రూ.600 కట్టాల్సి ఉంటుంది. ఇక రెండో విభాగంగా 5కిలోవాట్?ల నుంచి 20 కిలోవాట్?ల సామర్థ్యం వరకు ప్రతి కిలోవాట్?కు రూ. 1,000తో పాటు, అదనంగా 2,900 ఫీజును చెల్లించాలి. అయితే, వ్యవసాయానికి అవసరమైన విద్యుత్‌కనెక్షన్‌కు ఒక కిలోవాట్?కు? డిపాజిట్?ను రూ.వెయ్యిగా చెల్లించాలని సంస్థలు పేర్కొన్నాయిఈ కేటగిరీల్లో ఇలా : కరెంట్ వినియోగ సామర్థ్యాన్ని అనుసరించి వివిధ కేటగిరీలుగా విభజిస్తారు. అందులో దాదాపుగా ఇళ్లకు సంబంధించిన విద్యుత్?ను కేటగిరీ–1 గా పరిగణించి, దాని ప్రకారంగానే, విద్యుత్ డిపాజిట్లు, ఛార్జీలు వసూలు చేస్తారు. వాణిజ్య అవసరాలు, విద్యుత్? దీపాలు, మంచినీటి పథకాలు వరుసగా లోటెన్షన్ (ఎల్‌టీ)–2,4,7 కేటగిరీలుగా ఉన్నాయి. వీటికి సంబంధించిన విద్యుత్ కనెక్షన్లకు ఇక మీదట 20 కిలోవాట్?ల వరకు, ప్రతి కిలోవాట్?కు రూ.1,200తో పాటు, రూ.1,000 ఫీజును కూడా చెల్లించాల్సి ఉంటుంది. ఈవీల ఛార్జింగ్? స్టేషన్లకైతే : విద్యుత్? వాహనాల ఛార్జింగ్? స్టేషన్లకు కొత్తగా, ఒక్కో కిలోవాట్?కు రూ.1,200గా, అలా 19కిలోవాట్?ల వరకు చెల్లించాలి. దీనికి రూ.1,000 ఫీజు అదనం. ఒకవేళ ఆ పరిమితి దాటినా, అంటే 20 నుంచి 150కిలోవాట్?ల వరకు ప్రతి కిలోవాట్?కు రూ.10,000 చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. అలాగే, కేటగిరీ–3లోని పరిశ్రమల విద్యుత్ కనెక్షన్?కు 20కిలోవాట్?ల వరకు, ఒక్కో కిలోవాట్?కు రూ.4,000 గా సంస్థలు పేర్కొన్నాయి. ఆ పరిమితి దాటితే, ఒక్కో వాట్?కు రూ.10,000 చొప్పున చెల్లించాలి. అభ్యంతరాలుంటే ఈ గడువులోగా : సవరించిన డిపాజిట్ ఛార్జీలకు సంబంధించి ప్రజలు తమ అభిప్రాయాలు, సూచనలు తెలిపేందుకు విద్యుత్? నియంత్రణ మండలి ఈ నెల 9వ తేదీ వరకు అవకాశమిచ్చింది. ఈఆర్?సీ వెబ్?సైట్?లో సంస్థల ప్రతిపాదనలపై, ప్రజలకు అభ్యంతరాలుంటే వ్యక్తం చేయవచ్చని ఈఆర్?సీ తెలిపింది. అయితే, ఇటీవలే ఆగస్టులో విద్యుత్? కనెక్షన్ల కనీస లోడ్?ను టీఎస్ఎస్??పీడీసీఎల్? గణనీయంగా పెంచిన విషయం తెలిసిందే. అపార్ట్?మెంట్లు, ఆకాశహర్మ్యాల్లో నివసించే వారి సింగిల్ బెడ్రూమ్ ఫ్లాట్లకు 2కిలోవాట్?లు, డబుల్? బెడ్రూమ్? అయితే 5కిలోవాట్?లుగా, గదుల ఆధారంగా లెక్కగట్టింది

# జర్నలిస్టుల మహా ధర్నా గ్రాండ్ సక్సెస్

**- పన్నెండేండ్లుగా నిర్లక్ష్యానికి గురవుతున్న జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్**

**(స్టేట్ బ్యూరో) హైదరాబాద్:డిసెంబర్,3, మెదక్ టుడే న్యూస్:**

మాసాబ్ ట్యాంక్ లోని సమాచార కమిషనర్ కార్యాలయం ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం( టి యు డబ్ల్యూ జే )ఆధ్వర్యంలో బుధవారం నాడు జరిగిన మహా ధర్నా అనూహ్యరీతిలో విజయవంతం అయ్యింది. టీయూడబ్ల్యూజే పిలుపుపై స్పందించి, రాష్ట్ర రాజధాని హైదరాబాద్ తో పాటు రాష్ట్ర నలుమూలల నుండి ఎంతో ఉత్సాహంగా, భారీగా జర్నలిస్టులు తరలి రావడం విశేషం. జర్నలిస్టుల నినాదాలతో మహానగరం రోడ్లన్నీ దద్దరిల్లాయి. సమాచార శాఖ చరిత్రలో, ఆ కార్యాలయం వద్ద ఇంత పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు ధర్నా చేయడం ప్రప్రథమని పోలీసు అధికారులతో సహా పలువురు సీనియర్ పాత్రికేయులు చర్చించుకోవడం విశేషం. ఈ మహా ధర్నాకు యూనియన్ అనుబంధ సంస్థలైన తెలంగాణ ఫోటో జర్నలిస్ట్స్ అసోసియేషన్, తెలంగాణ వీడియో జర్నలిస్ట్స్ అసోసియేషన్, తెలంగాణ చిన్న, మద్య తరగతి పత్రికల సంఘం, మహిళా జర్నలిస్టుల విభాగం, తెలంగాణ ఉర్దూ జర్నలిస్టుల సమాఖ్యలతో పాటు హైదరాబాద్ ప్రెస్ క్లబ్, జూబ్లీహిల్స్ హౌజింగ్ సొసైటీ, జవహర్ లాల్ హౌసింగ్ సొసైటీ, టీజేఏలు సంపూర? మద్దతును ప్రకటించి మహా ధర్నాలో భాగస్వామ్యమయ్యాయి. టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు కె. విరాహత్ అలీ అధ్యక్షతన జరిగిన ఈ మహా ధర్నాలో, ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ స్టీరింగ్ కమిటీ






సభ్యులు దేవులపల్లి అమర్, ఎం. ఏ. మాజీద్, జాతీయ కార్యదర్శి వై. నరేందర్ రెడ్డి, యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ,ఉప ప్రధాన కార్యదర్శి కలుకూరి రాములు ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యులు కె. సత్యనారాయణ, నగునూరి శేఖర్, చిన్న పత్రికల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యూసుఫ్ బాబు, అశోక్, హైదరాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విజయ్ కుమార్ రెడ్డి, రమేష్, ఫోటో జర్నలిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గంగాధర్, కె.ఎన్.హరి, వీడియో జర్నలిస్టుల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నాగరాజు, హరీష్, జూబ్లీహిల్స్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు గోపరాజు, యూనియన్ రాష్ట్ర నాయకులు వి. యాదగిరి, కె. శ్రీకాంత్ రెడ్డి,మధు గౌడ్, ఫైసల్,హెచ్.యూ.జే అధ్యక్షుడు శిగా శంకర్ గౌడ్, హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు ఏ. రాజేష్, ఈ మహా ర్నాలో వయోదిక జర్నలిస్టుల సంక్షేమ సంఘం కూడా భాగస్వామ్యం అయ్యింది. ఆ సంఘం నాయకుడు శ్రీనివాస్ రెడ్డి కూడా పాల్గొన్నారు. ఉర్దూ జర్నలిస్ట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గౌస్, సీనియర్ మహిళా జర్నలిస్టులు విమల, అత్తలూరి అరుణ, వాకటి మంజుల, కళ్యాణం రాజేశ్వరీ తదితరులు మాట్లాడారు.

# ఎవరికి మద్దతిద్దాం - ఎలా గెలిపించుకుందాం

రాష్ట్రంలోని పంచాయతీ ఎన్నికలను మూడు ప్రధాన పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నాయి. పేరుకే పార్టీ రహిత ఎన్నికలైనప్పటికీ మూడు ప్రధాన పార్టీలు ప్రత్యేక ద ృష్టి సారిస్తున్నాయి. మరీ ముఖ్యంగా తమ పట్టును నిలుపుకొనేందుకు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఆయా పార్టీల జిల్లాల అధ్యక్షులు, నియోజకవర్గాల ఇన్?ఛార్జులు సవాలుగా స్వీకరిస్తున్నారు. మొదటి దశలో 4,236 గ్రామాల్లో నామినేషన్ల ప్రక్రియ మొదలవడంతో అప్రమత్తమయ్యారు. నామినేషన్ల సమర్పణకు శనివారం చివరిరోజు అవడంతో అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేస్తున్నారు. ఎలాంటి చిక్కులు, అసమ్మతి లేని చోట నామినేషన్లు వేయాలని ఆశావహులకు సంకేతాలిచ్చారు. ఔననలేక–కాదనలేక పార్టీలు! : పార్టీ జెండా మోసి, తమ గెలుపు కోసం క ృషి చేసిన, ఆరాటపడిన ద్వితీయ శ్రేణి నాయకుల్లో ఎవరిని కాదనాలో, ఎవరిని వద్దనాలో తెలియక ముఖ్య నేతలు తలలు పట్టుకుంటున్నారు. ముఖ్యంగా ఈ పోటీకి ఎక్కువ మంది ఉత్సాహం చూపిస్తున్న చోట ఒకరికి మద్దతిస్తే ఇంకొకరు అలకబూనుతారని ఆందోళన చెందుతున్నారు. అలాగే పోటీకి ఆర్థికంగా ఖర్చులు



భరించేవారిని ఎంపిక చేస్తే పార్టీనే నమ్ముకుని ఇన్నాళ్లు కష్టపడిన తాము గుర్తుకు రాలేదా అనే ప్రశ్నలు ఎదుర్కొనే అవకాశముంది. ఒకవేళ కార్యకర్తల వైపే మొగ్గు చూపితే అక్కడ ప్రత్యర్థులు దండిగా ఖర్చు చేస్తే తాము మద్దతిచ్చిన అభ్యర్థి విజయం కష్టమేమోననే సంశయం నేతలను వెంటాడుతోంది. ఇన్ని ప్రశ్నలతో వారు ఎటూ తేల్చుకోలేక నామినేషన్ల తర్వాతే బలమైన అభ్యర్థిని ఎంపిక చేసుకోవాలని ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు నిర?యించుకుంటు న్నారు. అదే సమయంలో క్షేత్రస్థాయిలో ఏ వ్యూహంతో ప్రచారం చేస్తే ప్రజల మద్దతును కూడగట్టొచ్చనే విషయమై పార్టీల మండలాధ్యక్షుడు, ముఖ్య నాయకులతో సమాలోచన చేస్తున్నారు. మండలాల వారీగా ముఖ్య నాయకులతో రహస్య సమీక్షలు నిర్వహిస్తున్నారు. మొత్తంగా పల్లె రాజకీయాల్ని మూడు పార్టీలూ ఈసారి మరింత రసవత్తరంగా మారుస్తున్నాయి.

# ఈ నెల 20 నుంచి హైటెక్స్‌లో అంతర్జాతీయ చెస్ టోర్నమెంట్స్

**ఖైరతాబాద్, డిసెంబర్ 3 :** ఏకాగ్రా చెస్ అకాడమీ ఆధ్వర్యంలో ఈ నెల 20, 21 తేదీల్లో హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో అంతర్జాతీయ ఓపెన్ రాపిడ్ చెస్ టోర్నమెంట్స్ నిర్వహిస్తున్నట్లు టోర్నమెంట్ వైస్ చైర్మన్, నంది అవార్డు గ్రహీత షరీఫ్ మహ్మద్ తెలిపారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టోర్నమెంట్‌కు సంబంధించిన పోస్టర్లను నిర్వాహక డైరెక్టర్ గిరీష్ రెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శి సౌమ్యా జానుతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2022లో తొలిసారిగా ఈ టోర్నమెంట్స్ నిర్వహించామని, 1,300లకు పైగా క్రీడాకారులు పాల్గొన్నారన్నారు. ఈ ఏడాది 2వేలకు పైగా పాల్గొంటారని ఆశిస్తున్నామని, ప్రధానంగా రాయ్ చౌదరి సప్తర్షి (భారత్), ట్విల్ కోపు సెరీజ్ (నెథర్లాండ్స్), సాప్‌చెంకో బోరిస్ (ౠ), పెట్రోస్ మారియన్ (బల్గేరియా) వంటి గ్రాండ్ మాస్టర్లు సైతం పోటీ పడుతున్నట్లు తెలిపారు.

## బీజేపీ రాష్ట్ర చీఫ్ ఆసక్తికర కామెంట్స్



**చెన్నై:** వచ్చే ఏడాది జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి మెజారిటీ విజయాన్ని సాధిస్తుందని, అన్నాడీఎంకే తప్పకుండా ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్ స్పష్టం చేశారు. మదురైలో ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడుతూ, మతవాదాన్ని గట్టిగా నమ్ముతున్న బీజేపీతో పొత్తు కుదుర్చుకున్నందు వల్ల అన్నాడీఎంకే ప్రభుత్వం ఏర్పడదని డీఎంకే అసత్యప్రచారాలు చేస్తోందని,వాస్తవానికి రాష్ట్రంలో కమలం పార్టీ అభివృద్ధి చెందుతోందన్నారు. రాష్ట్రంలో ఎన్డీయే కూటమిలో ఉన్న అన్నాడీఎంకే ప్రభుత్వం ఏర్పడాలని తాము ఆశిస్తున్నామని, పలు చీలికలుగా విడిపోయిన ఆ పార్టీకి మళ్లీ పూర్వవైభవం వస్తుందన్నారు. మాజీ బీజేపీ రాష్ట్రఅధ్యక్షుడు అన్నామలై ఎట్టి పరిస్థితుల్లోనూ కొత్తగా పార్టీ ప్రారంభించబోరని, ఆయన బీజేపీతో సన్నిహితంగానే ఉన్నారన్నారు.

## విజయ్ రోడ్‌షోకు అనుమతి నిరాకరణ



'తమిళగ వెట్రి కళగం' (టీవీకే) అధ్యక్షుడు విజయ్() ఈ నెల 5వ తేదీ పుదుచ్చేరి()లో చేపట్టదలచిన రోడ్‌షోకు పోలీసులు అనుమతి నిరాకరించారు. టీవీకే వినతిపత్రాన్ని పరిశీలించిన ఐజీ అజిత్‌కుమార్‌సింగ్ అనుమతి నిరాకరిస్తున్నట్లు ప్రకటించారు. దీనిపట్ల టీవీకే శ్రేణులు, విజయ్ అభిమానులు తీవ్ర నిరాశతో వున్నారు. ఈ నేపథ్యంలో పుదుచ్చేరి అసెంబ్లీ స్పీకర్ సెల్వం పోలీసుల వైఖరిని సమర్థించారు.విజయ్‌కు అనుమతివ్వకపోవడం మంచిదేనని వ్యాఖ్యానించారు. మంగళవారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ.. చిన్ననగరమైన పుదుచ్చేరిలో రోడ్‌షో నిర్వహిస్తే ఇబ్బందులు ఎదురవుతాయని, తమిళనాడులో లాగా ఇక్కడ పెద్దరోడ్లు లేవన్నారు. అవసరమైతే విజయ్ ప్రైవేటుగా ఓ మైదానాన్ని ఎంపిక చేసి అందులో సభ జరుపుకోవడం తమకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు.

## ఢిల్లీ కళాశాలలకు బాంబు బెదిరింపులు



**ఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీ లో మరోసారి బాంబు బెదిరింపులు కలకలం రేపాయి. నగరంలోని రెండు కళాశాలలకు బుధవారం ఉదయం బెదిరింపులు వచ్చాయి. అప్రమత్తమైన పోలీసులు అక్కడికి చేరుకొని తనిఖీలు చేపట్టారు.ఢిల్లీ యూనివర్సిటీకి చెందిన రెండు కళాశాలలకు బెదిరింపులు వచ్చినట్లు పోలీసులు తెలిపారు. నార్త్ క్యాంపస్‌లోని రాంజాస్ కళాశాల, కల్కాజీలోని దేశ్‌బంధు కళాశాలకు ఈ మెయిల్ ద్వారా బాంబు బెదిరింపులు వచ్చాయి. అప్రమత్తమైన కళాశాల యాజమాన్యాలు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. రంగంలోకి దిగిన పోలీసులు బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు చేపట్టారు. విద్యార్థులను, సిబ్బందిని బయటకు పంపి సోదాలు చేశారు. అయితే, ఈ తనిఖీల్లో ఎలాంటి పేలుడు పదార్థాలూ, అనుమానాస్పద వస్తువులూ లభించలేదు. ఈ మేరకు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## బీజాపూర్ జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్ ఐదుగురు మావోయిస్టుల మృతి



**ఛత్తీస్‌గఢ్ :** రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలో బుధవారం భారీ ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. భద్రతా బలగాలకు మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో ఐదుగురు మావోయిస్టులు మృతి చెందినట్లు సమాచారం. డీఆర్‌జీ, ఎస్‌టీఎఫ్, కోబ్రా భద్రతా బలగాలు ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నాయి. పశ్చిమ బస్తర్ డివిజన్ ప్రాంతంలో మావోయిస్టులకు, భద్రతా బలగాలకు మధ్య భీకర ఎదురు కాల్పులు కొనసాగుతున్నాయి.మన్యంలో టెన్షన్ వాతావరణం.మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్లు జిల్లాపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. ప్రస్తుతం మన్యంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇటీవల మారేడుమిల్లి ప్రాంతంలో జరిగిన రెండు ఎన్‌కౌంటర్ల ప్రభావం ఇంకా తగ్గలేదు. ఇలాంటి సమయంలో మంగళవారం నుంచి మావోయిస్టు పార్టీకి చెందిన పీఎల్‌జీవో వారోత్సవాలు ప్రారంభం అయ్యాయి. దీంతో పోలీసులు మరింత అప్రమత్తమయ్యారు. ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాలకు సరిహద్దులో ఉన్న ఏజెన్సీ ప్రాంతాల్లో ఎప్పుడు ఏం జరుగుతుందోననే ఆందోళన కొనసాగుతోంది.

## పాక్ ఆరోపణలపై భారత్ కౌంటర్- శ్రీలంకకు గడువు తీరిన పదార్థాలు పంపి దాయాది నవ్వులపాలు

దిత్వా తుపాను ప్రభావంతో కష్టాల్లో ఉన్న శ్రీలంకకు పంపే మానవతాసాయం విమానాలపై పాకిస్థాన్? చేస్తున్న విమర్శలను భారత్ తిప్పికొట్టింది. సహాయక పదార్థాలతో శ్రీలంకకు వెళ్తున్న విమానానికి భారత్ అనుమతి ఇవ్వలేదంటూ పాకిస్థాన్ ఆరోపణలను విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ ఖండించారు. పాకిస్థాన్ ప్రకటనలు ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని తెలిపారు. పాకిస్థాన్ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించిన ఆయన, భారత వ్యతిరేక ప్రచారంలో ఇదొకటని అభిప్రాయపడ్డారు. పాకిస్థాన్? చేసిన విజ్ఞప్తిని కేవలం కొన్ని గంటల్లోనే పరిష్కరించమని తెలిపారు. 2025 డిసెంబర్ 1 మధ్యాహ్నం ఒంటిగంటకు విజ్ఞప్తి చేయగా, మానవతా సాయం దృష్ట్యా అదే రోజు సాయంత్రం 5. 30 గంటలకు అనుమతి ఇచ్చామని స్పష్టం చేశారు. ప్రకృతి విపత్తుల సమయంలో శ్రీలంకకు మద్దతుగా నిలవడంలో భారత్ ఎప్పుడూ అండగా ఉంటుందని మరోసారి తెలిపారు. కాగా, శ్రీలంకకు పంపే విమానాలకు ఎయిర్ క్లియరెన్స్ ఇవ్వకుండా 60 గంటల పాటు ఆపేసిందని పాకిస్థాన్ విదేశాంగ శాఖ ఆరోపించింది. సహాయార్థం గడువు తీరిన పదార్థాలు పంపిన పాక్‌మరోవైపు దిత్వా తుపాను ప్రభావంతో కష్టాల్లో ఉన్న శ్రీలంకకు సహాయంగా గడువు తీరిన పదార్థాలు పంపి పాకిస్థాన్ నవ్వుల పాలయింది. కొలంబోకు పంపించే ప్యాకేజీలకు సంబంధించిన



ఫోటోలను పాక్ హైకమిషన్ స్వయంగా సోషల్ మీడియాలో పంచుకుంది. ఆ చిత్రాలను పరిశీలించగా ప్యాకెజీలపై 10 వ తేదీ 2024తో వాటి గడువు ముగిసినట్టు లేబుల్ కనిపించింది. వీటికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. గడువు తీరిన పదార్థాలను సహాయార్థం ఇచ్చినందుకు సోషల్ మీడియాలో పాక్‌పై విమర్శలు వెల్లువెత్తాయి. ఈ చర్యల ద్వారా శ్రీలంకను పాక్ అవమానపరిచిందని నెటిజన్లు మండిపడ్డారు. శ్రీలంక అధికారులు కూడా ఈ వ్యవహారంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. అయితే ఈ వ్యవహారంపై ఇప్పటివరకూ పాకిస్థాన్ స్పందించలేదు.శ్రీలంకలో 465కు చేరిన తుపాను మృతుల సంఖ్యమరోవైపు శ్రీలంకలో దిత్వా తుపాను మృతుల సంఖ్య 465కు చేరింది. ఈ విపత్తులు, వరదల ధాటికి మరో 366 మంది గల్లంతైనట్లు అధికారులు వెల్లడించారు. రాబోయే రోజుల్లో అనేక ప్రాంతాల్లో భారీ వర్షం పడే అవకాశం ఉందని సూచించారు. సుమారు 3లక్షల మంది చిన్నారులపై ఈ తుపాను తీవ్ర ప్రభావం చూపినట్లు యునిసెఫ్ అంచనా వేసింది. తుపాను కారణంగా వరదలతో శ్రీలంకలో అల్లకల్లోలం కాగా, పలు ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడి భారీ నష్టం వాటిల్లింది. సహాయ, పునరుద్ధరణ కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలోనే అనేక దేశాలు శ్రీలంకకు మానవతా సహాయం, సరకులు పంపుతున్నాయి. భారత్ సైతం శ్రీలంకకు మానవతా సహాయం కోసం ఆపరేషన్ సాగర్ బంధు చేపట్టింది. వాయు, సముద్రం మార్గంలో 53 టన్నుల సరకులు పంపింది భారత్. అత్యవసర సమయాల్లో భారత్ ప్రముఖ పాత్ర పోషించిందని శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిస్సనాయకే కార్యాలయం ప్రకటించింది. క్లిష్ట సమయంలో శ్రీలంక ప్రజలకు భారత్ అండగా ఉంటుందని ప్రధాని మోదీ భరోసా ఇచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా పేర్కొంది.

## విమాన ప్రయాణాల కోసం రోజుకు రూ.21 లక్షలు ఖర్చు చేస్తున్న మధ్యప్రదేశ్ ప్రభుత్వం

**భోపాల్:** విమానాలు, హెలికాప్టర్లలో ప్రయాణం కోసం మధ్య ప్రదేశ్ ప్రభుత్వం భారీగా ఖర్చు చేస్తున్నది. విమానయాన బిల్లు రోజుకు రూ.21 లక్షలకు చేరింది. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్రంలోని బీజేపీ ప్రభుత్వంపై కాంగ్రెస్ మండిపడింది. మధ్యప్రదేశ్ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ప్రతాప్ గ్రేవాల్, పంకజ్ ఉపాధ్యాయ్ లేవనెత్తిన ప్రశ్నలకు ఆ రాష్ట్ర ప్రభుత్వం సమాధానం ఇచ్చింది. 2021 జనవరి నుంచి 2025 నవంబర్ వరకు ప్రైవేట్ విమానాలు, హెలికాప్టర్ల అద్దెల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.290 కోట్లు ఖర్చు చేసింది. ఈ ఏడాది ఇప్పటి వరకు ప్రైవేట్ వైమానిక ఆపరేటర్లకు అత్యధికంగా రూ. 90.7 కోట్లు చెల్లించింది.కాగా, జనవరి 2024 నుంచి నవంబర్ 2025 వరకు ప్రైవేట్ విమానాలు, హెలికాప్టర్ల అద్దెల కోసం మధ్యప్రదేశ్ ప్రభుత్వం రూ.143 కోట్లు ఖర్చు చేసింది. సుమారు 23 నెలల్లో నెలకు దాదాపు రూ. 6.2 కోట్లు లేదా రోజుకు సగటున రూ. 20-21 లక్షలు వ్యయం చేసింది. దీనికి ముందు మూడు ఏళ్లల్లో 2021 జనవరి నుంచి 2023 డిసెంబర్ వరకు ప్రభుత్వం రూ.147 కోట్లు ఖర్చు చేసింది. అంటే నెలకు దాదాపు రూ. 4.1 కోట్లు లేదా రోజుకు సగటున రూ.13 నుంచి రూ.14 లక్షలు వ్యయమైంది.మరోవైపు 2019లో మధ్యప్రదేశ్ రాష్ట్ర



విమానాల అద్దె వ్యయం ఏటా రూ.1.63 కోట్లు ఉన్నది. అయితే 2025 నాటికి అది రూ.90.7 కోట్లకుపైగా పెరిగిందని సీఎం మోహన్ యాదవ్ అంగీకరించారు. కోవిడ్ తర్వాత పర్యాటకంతోపాటు విమానాల డిమాండ్ పెరుగడం, లోక్‌సభ ఎన్నికలు, ఇంధనంతోపాటు నిర్వహణ ఖర్చులు తీవ్రంగా పెరుగడం వంటి కారణాల వల్ల అద్దె రేట్లను ఆ రాష్ట్ర ప్రభుత్వం సవరించింది. దీంతో ప్రైవేట్ విమానం, హెలికాప్టర్ ఛార్జీలు 20-30 శాతం పెరిగాయి. 2022-23లో గంటకు రూ.4.45 లక్షలుగా ఉన్న ధరలు 2024లో రూ.5.70 లక్షలకు పెరిగాయి. కొన్ని సంస్థల హెలికాప్టర్ ధరలు గంటకు రూ.5.29 లక్షలకు చేరుకున్నాయి.2021 మేలో కూలిపోయిన ఆ రాష్ట్ర ప్రభుత్వ విమానం గ్వాలియర్ ఎయిర్‌బేస్‌లో నిలిచిపోయింది. నాలుగేళ్లుగా మరమ్మతులు చేపట్టలేదు. దీంతో ప్రైవేట్ విమానయాన సం స్థలపై ఎక్కువగా ఆధారపడుతున్నట్లు ప్రభుత్వం తెలిపింది. దీని ఫలితంగా ఖర్చులు పెరుగుతున్నాయని వెల్లడించింది. అయితే గ్రౌండ్ చేసిన ప్రభుత్వ విమానాలకు నాలుగేళ్లుగా ప్రభుత్వం ఎం దుకు మరమ్మతులు చేపట్టలేదని ప్రతిపక్ష కాంగ్రెస్ ప్రశ్నించింది. గత 20 ఏళ్లలో రాష్ట్ర అప్పు 16 రెట్లు పెరిగి రూ. 20,000 కోట్ల నుంచి రూ. 4.64 లక్షల కోట్లకు పెరుగడంపై ఆందోళన వ్యక్తం చేసింది. మధ్యప్రదేశ్ ప్రభుత్వం ఇప్పుడు ఏటా రూ. 27,000 కోట్లు వడ్డీకే చెల్లిస్తుండటంపై అసెంబ్లీలో మండిపడింది.

## సంచార్ సాథీతో సైబర్ ఫ్రాడ్‌ల నుంచి రక్షణ

**న్యూఢిల్లీ:** సైబర్ మోసాల బారిన పడకుండా నిరోధించే ఏకైక మార్గం 'సంచార్ సాథీ' అప్లికేషన్ అని అని కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ బుధవారంనాడు తెలిపారు. భారత్‌లో విక్రయించే ఫోన్లలో ఈ యాప్‌ను ముందుగానే ఇన్‌స్టాల్ చేసి ఇవ్వాలనే కేంద్ర ప్రభుత్వ ఆదేశాలపై విపక్షాలు ఆందోళన వ్యక్తం చేయడం, ఇది ప్రజల వ్యక్తిగత జీవితాలపై నిఘా పెట్టడమే అవుతుందని అభ్యంతరాలు చెబు తున్న నేపథ్యంలో మంత్రి తాజా వివరణ ఇచ్చారు. 'స్నూపింగ్ యాప్ అని చెబుతున్న ఎవరికైనా ఒక మాట చెప్పదలచుకున్నాను. దయచేసి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోండి. మీఅంతగా మీరు క్షుణ్ణంగా పరిశీలించండి. సైబర్ నేరాలను నిరోధించేందుకు చాలా తక్కువ మార్గాలు ఉన్నారు. నా అభిప్రాయంలో సైబర్ నేరాలను నిరోధించేందుకు ఇదొక్కటే మార్గం. యాప్‌ను ప్రీ-



ఇన్‌స్టాల్ చేయడం తప్పనిసరా కాదా అనేది వేరే విషయం. తమ ఆదేశాలను పునఃపరిశీలిస్తామని ప్రభుత్వం, సింధియా వివరణ ఇచ్చారు. విద్యాధికుల సమాచారం సేకరించడం, దానిని పేదలు, వృద్ధులకు సాయపడేందుకు ఉపయోగించడం ఈ యాప్ లక్ష్యం' అని చంద్రశేఖర్ చెప్పారు.20 కోట్ల వెబ్‌సైట్ హిట్లుఅన్ని వాడుకభాషల్లోనూ యాప్ పనిచేస్తుందని మంత్రి తెలిపారు. సంచార్ సాథీ వెబ్‌సైట్‌ను ఒకసారి చూసినట్టయితే ఈ వెబ్‌సైట్‌కు 20 కోట్ల వెబ్‌సైట్ హిట్లు వచ్చాయని, 1.4 కోట్ల మంది ఇప్పటికే ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్నారని వివరించారు. యాప్ స్టోర్‌లో కనిపించడానికి ముదు యాపిల్, గూగుల్ సైత యాప్‌ను వెరిఫై చేసినట్టు తెలిపారు. ఎవరైనా యాప్ వద్దనుకుంటే దాన్ని డిలీట్ చేయవచ్చని, అయితే యాప్ ఆలోచన మంచిదని, ప్రతి ఒక్కరూ డౌన్‌లోడ్ చేసుకోవచ్చని మంత్రి సూచించారు

## విపక్షాల నిరసనలతో- సంచార్ సాథీ యాప్ పై వెనక్కి తగ్గిన కేంద్రం

సంచార్ సాథీ యాప్ ప్రీ ఇన్‌స్టాలేషన్‌పై కేంద్ర ప్రభుత్వం వెనక్కు తగ్గింది. మొబైల్ ఫోన్లలో దీనిని ముందుగానే ఇన్?స్టాల్? చేయడం తప్పనిసారి కాదని స్పష్టం చేసింది. ఈ యాప్? వల్ల వ్యక్తిగత సమాచార గోప్యతకు భంగం ఏర్పడుతుందంటూ విపక్షాలు తీవ్ర నిరసన చేపట్టిన నేపథ్యంలో కేంద్రం వెనక్కుతగ్గక తప్పలేదు.ఇంతకు ముందు సంచార్ సాథి యాప్‌తో నిఘా పెట్టేందుకు అవకాశమే లేదని కేంద్ర సమాచార శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా తెలిపారు. కొత్త డివైజ్‌లలో సంచార్ సాథి యాప్‌ను ప్రీ-ఇన్‌స్టాల్ చేయాలని కేంద్ర సమాచార మంత్రిత్వ శాఖ స్మార్ట్ ఫోన్ తయారుదారులను కోరటంపై దుమారం రేగడంతో కేంద్ర మంత్రి లోక్?సభలో ఈ వివరణ ఇచ్చారు. అది ప్రజల రక్షణకు సంబంధించి యాప్ అని, ఆ యాప్‌తో నిఘా పెట్టడం సాధ్యం కాదని లోక్‌సభ ప్రశ్నోత్తరాల




కార్యక్రమంలో మంత్రి సింధియా సమాధానం ఇచ్చారు. తమను తాము కాపాడుకునే శక్తి ప్రజలకు ఇవ్వాలని ప్రభుత్వం కోరుకుంటున్నట్లు చెప్పారు.సంచార్ సాథి యాప్‌ను తప్పనిసరిగా కొత్త మొబైల్ ఫోన్లలో ప్రీ-ఇన్‌స్టాల్ చేయాలని, పాతవాటిలో సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ చేయాలని మొబైల్ ఫోన్ తయారీదారులను ఆదేశిస్తూ నవంబర్ 28న కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది. అంతేకాదు యాప్? ఫంక్షన్స్? ఆపడానికి, రిస్ట్రిక్ట్ చేయడానికి వీలు లేకుండా చేయాలని ఆదేశించింది. ఫోన్ల తయారీదారులతోపాటు, దిగుమతిదారులు కూడా ఈ నిబంధనను పాటించాలని స్పష్టం చేసింది. కేవలం 90 రోజుల్లోగా దీనిని అమలు చేయాలని పేర్కొంది.మొబైల్? ఫోన్లలో సంచార్? సాథీ యాప్?ను తప్పనిసరి చేయడంపై విపక్షాలు ఆందోళన వ్యక్తం చేశాయి. ఇది ప్రజల వ్యక్తిగత జీవితాలపై నిఘా ఉంచడానికి చేస్తున్న ప్రయత్నమని విమర్శించాయి. ముఖ్యంగా కాంగ్రెస్?, ఆమ్? ఆద్మీ పార్టీ కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించాయి. మోదీ సర్కార్? తీరును కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే దుయ్యబట్టారు. ప్రభుత్వం ప్రజల గొంతు నులిమే ప్రయత్నం చేస్తోందని అన్నారు.

## అతను భారత్‌తో యుద్ధం కోరుకుంటున్నాడు

**పాకిస్థాన్ :** మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ సోదరి అయిన అలీమా ఖాన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్ భారత్‌తో యుద్ధం కోరుకుంటున్నాడని, యుద్ధం కోసం తహతహలాడుతున్నాడని అన్నారు. తన సోదరుడు ఇమ్రాన్ మాత్రం పొరుగుదేశంతో స్నేహపూర్వక సంబంధాల కోసం ప్రయత్నాలు చేశాడని చెప్పారు.ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో అలీమా ఖాన్ ఈ వ్యాఖ్యలు చేశారు. మునీర్‌ను ఇస్లామిక్ ఛాందసవాదిగా అభివర్ణించారు. ఇమ్రాన్ స్వేచ్ఛావాది అని చెప్పారు. ఈ సందర్భంగా మే నెలలో భారత్-పాక్ మధ్య యుద్ధానికిగల కారణం గురించి ప్రశ్నించగా.. ఆమె మునీర్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సందర్భం వచ్చినప్పుడల్లా



మునీర్ భారత్‌తో ఘర్షణలకు దిగుతాడని, ఇది భారత్‌తోపాటు దాని మిత్ర దేశాలకు కూడా నష్టమేనని అన్నారు.పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ జైల్లోనే మృతిచెందారని పెద్దఎత్తున ప్రచారం జరిగిన నేపథ్యంలో ఆయన మరో సోదరి ఉజ్మా ఖానుమ్ ఇమ్రాన్‌ను మంగళవారం కలిశారు. సమావేశం అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఇమ్రాన్ జైల్లో సురక్షితంగానే ఉన్నారని, అయితే ఆయనను మానసికంగా వేధిస్తున్నట్లు చెప్పారని ఆరోపించారు. తాను జైలు శిక్ష అనుభవించడానికి ఆసిమ్ మునీర్ కారణమని ఇమ్రాన్ తనతో చెప్పాడని తెలిపారు.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail.medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO.TELTEL. 2023 ,88524, 9948265095.9494117870..